తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
06 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# గణపతి బొప్పామోరియా..

# బై బై..వినాయకా..



## కరీంనగర్ లో గణపతుల నిమజ్జనాలు ఘనంగా జరిగాయి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** భక్తి శ్రద్దలతో గణేష్ విగ్రహాలకు మండపాలలో చివరి పూజలు చేసి... శోభయాత్రను ప్రారంభించారు. బ్యాండు మేళాలు, డప్పుచప్పుల్లతో కోలాటాలు, వివిధ సంస్కృతి నృత్యాలతో శోభయాత్ర చేస్తూ.. వినాయకులను చెరువుల వద్దకు నిమజ్జనాలకు తరలించారు. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ వినాయక నిమజ్జనం పాయింట్లను సందర్శించారు. నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మానకొండూర్ చెరువు, చింతకుంట కెనాల్, కొత్తపల్లి చెరువు లలో నిమజ్జనం పాయింట్ల వద్ద గణనాథుల నిమజ్జనాలను స్వయంగా పర్యవేక్షించి విగ్నేశ్వరుల విగ్రహాలకు చివరి పూజను చేసి పలు వినాయకులను చెరువులో నిమజ్జనం చేశారు. ప్రశాంత వాతావరణం లో విగ్రహాలను నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వస్తున్న భక్తులకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ...గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. విగ్రహాల నిమజ్జనాలు మద్యాహ్నా సమయం నుండి ప్రారంభం అయ్యాయని, నగర వ్యాప్తంగా పలు మండపాల్లో తొమ్మిది రోజులు పూజలందుకున్న చిన్న చిన్న విగ్రహాలు మొదటగా నిమజ్జనాలు చేశారని, తదనంతరం భారీ విగ్రహాలు మానకొండూర్, కొత్తపల్లి చెరువులు, చింతకుంట కెనాల్ లో నిమజ్జనం చేయడం జరిగిందని అన్నారు. వచ్చిన భక్తులకు నగరపాలక సంస్థ ద్వారా అన్ని రకాల సౌకర్యాలను కల్పించామని మూడు నిమజ్జనం పాయిట్ల వద్ద నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేసి నిమజ్జనం వేడుకలను నిర్వహించామని తెలిపారు. అధికారులు, పోలీసుల పర్యవేక్షణ మద్య విగ్రహాల నిమజ్జనాలు జరిగాయని తెలిపారు. జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ అధికార సిబ్బంది పోలీస్ యంత్రాంగం సమన్వయంతో తగిన ఏర్పాట్లను చేశామని తెలిపారు. ప్రత్యేక గజఈతగాళ్ళను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా వినాయకుని నిమజ్జన ఉత్సవ సంబరాలు..

తొమ్మిది రోజులపాటు శ్రీ విఘ్నేశ్వరునికి విశిష్ట పూజలను అందించడం, స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో, వివిధ రకాల పూజలను వేదబ్రహ్మణుల సమక్షంలో నిర్వహించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, స్వామివారి పూజలు ఎన్నో లాభాలు కల్పిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసినటువంటి వివిధ గణపతి మండపాల్లో నిర్వ హించి నటువంటి నిమజ్జన మహోత్సవ పూజ కార్యక్రమానికి ప్రధాన కర్తగా హాజరై వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల సంబంధిత ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.







**కొత్తపల్లి చెరువులో సాన్వి కళాశాల గణపతి నిమజ్జనం..**

గత తొమ్మిది రోజులుగా అత్యంత వైభవంగా పూజలందుకొని విద్యార్థినీ విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ గణపతి బొప్పా మోరియా అంటూ, వినాయకుని కీర్తిస్తూ, విద్యార్థుల ఆనంద నృత్యాలతో డప్పు చప్పుళ్ళ మధ్య సాన్వికళాశాల గణనాయకుడు నిమజ్జనానికి తరలి వెళ్లారు. కార్యక్రమం లో కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్, ప్రిన్సిపాల్ రత్నాకర్, మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కరీంనగర్‌లో గణేష్ నిమజ్జనం కోసం పటిష్టమైన భద్రత ఏర్పాట్లు..**

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం..**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం తెలిపారు. గణేష్ శోభాయాత్ర , నిమజ్జనం కోసం దాదాపు 867 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్ సిసి క్యాడెట్‌లు, వాలంటీర్లను విధుల్లో నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ బందోబస్తులో ఇద్దరు అడిషనల్ డీసీపీలు, ఐదుగురు ఏసీపీలు, 20 మంది ఇన్‌స్పెక్టర్లు, 40 మంది ఎస్‌ఐలు, 350 మంది కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్‌ఐలు, 100 మంది హెూంగార్డులు, 150 మంది ఎన్ సిసి క్యాడెట్‌లు, 200 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. నగరంలోని సున్నితమైన ప్రాంతాల్లో పటిష్ట భద్రతతో పాటు, రూఫ్‌టాప్ సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేశారు. నిఘా కోసం ఇప్పటికే మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన 750 కెమెరాలతో పాటు, పోలీస్ శాఖ అదనంగా 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. ఈ కెమెరాల దృశ్యాలను నిరంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి, నిమజ్జన ప్రాంతాల్లో అగ్నిమాపక శాఖ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్స్, లైఫ్ బోయ్స్ , మొబైల్ బైక్‌లతో సిద్ధంగా ఉంది. వైద్య అధికారులు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది మార్గమధ్యంలో అందుబాటులో ఉన్నారని సీపీ తెలిపారు. అన్ని శాఖల అధికారులు (విద్యుత్, వైద్య, అగ్నిమాపక, మున్సిపల్) సమన్వయంతో పనిచేయాలని సీపీ సూచించారు. అదనపు క్రేన్ డ్రైవర్లు, శాంతి సంక్షేమ కమిటీ సభ్యులను అవసరమైన చోట అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగియడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆకాంక్షించారు.







## పెన్షన్ ప్రధాత స్వర్గీయ మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతి




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** సింగరేణి కార్మికుల ఏఐటీయూసీ నేత, పెన్షన్ ప్రధాత మనుబోతుల కొము రయ్య 29వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఆర్జీ-2 ఏరియాలోని గనులు, ప్రాజెక్టు, డిపారుట్టమెంట్లపై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ... ఎల్. ప్రకాష్, బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్‌లు ఈ సమాజంలో కొంతమంది నాయకులు కార్మికులకోసం జీవితాంతం పాటుపడిన వారిలో ప్రథమ స్థానం ఏఐటీయూసీ కమ్యూనిస్టు నాయకుడు మనుబోతుల కొమరయ్యకే దక్కుతుందన్నారు. కేవలం బొగ్గు గని కార్మికుల హక్కులకే కాకుండా నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా జరిగిన భూమి కోసం,భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు జీవితం గడిపారని తెలిపారు. దాదాపు 44 సంవత్సరాలు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)కి ప్రధాన కార్యదర్శిగా ఉండి యూనియన్ కొమురయ్యగా కార్మికులచే పిలవబడినాడని, బొగ్గు గనుల్లో ప్రైవేటీకరణ,కాంట్రాకికరణకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. భారత దేశం లో బొగ్గు పరిశ్రమ జాతీయకరణ చెందిన తరువాత 1974 లో మొట్టమొదటి జాతీయ బొగ్గు వేతన కమిటీ శాశ్వత సభ్యునిగా ఎన్నికైన తరువాత కార్మికులకు ఇంక్రిమెంట్లు, బోనస్, కోల్ ఇండియా లోని కార్మికుల కంటే అదనంగా సింగరేణి కార్మికులకు ఒక ఇంక్రిమెంట్ ఎక్కువగా రఘునాథ్ రెడ్డి అవార్డ్ ద్వారా ఇప్పించిన ఘనత కొమరయ్యకే దక్కిందన్నారు. 1976లో ఎమర్జెన్సీలో డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగం ఇప్పించారు. మొట్టమొదటి సారిగా సింగరేణి కార్మికులకు పెన్షన్ కావాలని పోరాడిన వ్యక్తియని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంది రాజారత్నం, బీ.అన్నారావు, బీ.శ్యాంసన్, సీహెచ్. మహేందర్, రవికుమార్, ఎజ్జే రాజయ్య, మోటాపలుకుల మహేందర్, శంకర్, రాజు, కుమారస్వామి, సాగర్, తాళ్లపల్లి నారాయణ, మహేందర్, రాజిరెడ్డి, రాజ్ కుమార్, క్రిష్ణ , రవీందర్, ఆంజనేయులు, గట్టయ్య, పోషన్న, విజయ్, అశోక్ గౌడ్, మల్లారెడ్డి, రాకేష్‌లు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే



**రాజన్న సిరిసిల్లబ్యూరో, సెప్టెంబర్ .05(జనంసాక్షి)** సిరిసిల్లలో శని వారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్ర హాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికా రులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్ట ర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వా హకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేజ్, కూర్చునేందుకు కుర్చీలు వేయిం చాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. కళాకారు లతో ప్రదర్శన ఏర్పాటు చేయిం చాలని ఆదేశించారు. నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన వారిలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్‌ఖదీర్‌పాషా,ఆయాశాఖలఅధికారులు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

### ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ ,5. (జనంసాక్షి)** రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని కలెక్టరేట్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ ఆది శ్రీనివాస్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్య అందేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు"పద్మ కళ" ప్రతిభ పురస్కారాలతో అభినందించారు. పురస్కారాలు అందుకున్న వారిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిసిల్ల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకిరాల శ్రీనివాస్, గుర్రం కృష్ణారెడ్డి, కైరి పద్మ, సత్తయ్య, గోలి రాధా కిషన్, అరుకాల బాల్ రెడ్డి, జోగాపురం నవీన్, దేవేందర్, నరహరి, నాగమణి, రాజు, సుభాష్ రెడ్డి, మహేందర్ రావు, స్రవంతి, రవీందర్, ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు స్వరూప రెడ్డి, రాజు, డివో వినోద్ కుమార్ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ఎంపీపీ లింబాద్రి

**కథలాపూర్ సెప్టెంబర్ 5 ( జనం సాక్షి)** కథలాపూర్ మండలం కేంద్రంలో ఉపాధ్యాయ దినో త్సవ సందర్భంగా ఈరోజు మామిడిపల్లి శ్రీనివాసరెడ్డి హెచ్ఎం, ఊట్పల్లి, అల్లే పరమేశ్వర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, దుంపేట. ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ఎంపీపీ ,నాంపల్లి లింబాద్రి (మన్ను లాంటి మనిషిలో విద్యా విత్తనాలు నాటి తన కృషితో మహావృక్షంగా పెంచి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దేవాడే ఉపాధ్యాయుడు, బడిలో పాఠాలే కాదు బతుకు పాఠాలు నేర్పించే నేర్పరి, జాతి నిర్మాత, అని ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కొని ఆడారు ఈ కార్యక్రమంలో సిరికొండ జడ్పిహెచ్ఎస్, మాజీ చైర్మన్ గుండేటి రవీందర్, సిరికొండ సింగిల్ విండో మాజీ చైర్మన్, ముంజ అంజాగౌడ్ సిరికొండ" రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు, తోపారం నరసయ్య పాల్గొన్నారు



## ముంపు గ్రామాలలో పర్యటించిన

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డి



**బోధన్, సెప్టెంబర్ 5 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలోన ఇటీవల భారీ వర్షాలు వరదల కారణంగా విపరీతంగా పంట నష్టం జరిగిన కల్దుర్కి, సిద్ధాపూర్, ఖండ్ గావ్, భిక్నెల్లి, గ్రామాల రైతులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి కలిసి వారికి మనోధైర్యాన్ని నింపారు. ప్రభుత్వం పంట నష్టంను ఎకరానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. పంట నష్టపోయిన ప్రతి ఒక్కరైతు వ్యవసాయ అధికారుల వద్ద నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఖండ్ గావ్ లో పంట నష్ట పోయిన వివ రాలను నమోదు చేస్తున్న వ్యవసాయ అధికారిని కలిసి రైతులందరికి నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. ఆయా గ్రామాల రైతులు వ్యవసాయ అధికారులు వరి పంట నష్ట పోయిన వివరాలను నమోదు చేసుకుంటే మీకు బోనస్ రాదని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయదని దానికి అంగీకరిస్తూ డిక్లరేషన్ కోరుతున్నారని వారి దృష్టికి తీసుకొని వచ్చారు. దానికి మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫోన్ లో సంప్రదించి ఎలాంటి కండిషన్ లేకుండా నష్ట పరిహారం చెల్లించాలని కోరగా కలెక్టర్ గారు వెంటనే స్పందించి 33 శాతం కంటే ఎక్కువగా నష్ట పోయిన రైతులకు పంట నష్ట పరిహారం వాటి లెక్కల ప్రకారం ఇస్తామని వరి కొనుగోలు విషయంలో గాని బోనస్ ఎలాంటి డిక్లరేషన్ తీసుకోమని సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని చెప్పడం జరిగింది. వారు కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కూరెళ్ల శ్రీధర్, బోధన్ మండల బీజేపీ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ప్రధాన కార్యదర్శులు దొనకంటి లక్ష్మారెడ్డి, జంగం వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు రాజురె మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి జిల్కరి ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, రైతులు ఉన్నారు.

## బోధన్‌లో మైనారిటీ నాయకుని ఆధ్వర్యంలో అన్నదానం



**బోధన్, సెప్టెంబర్ 5 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం లోని 18వ వార్డులో గల వినాయక మండపం వద్ద శు క్రవారం ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాజ్ అలీ అన్నదానం చేశారు. కులమ తాలకు అతీతంగా ఆయన ప్రతి ఏడు వినాయక చవితి సందర్భ ంగా నిర్వహించే నవరాత్రి ఉత్సవాల్లో తన వంతుగా అన్నదానం నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే ఈ ఏడు చివరి రోజైన శుక్రవారం అంబేద్కర్ కాలనీలోని వినాయక మండపం వద్ద ఆయన అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా మీర్ ఇలియాజ్ అలీ, పార్టీ ప్రతినిధులతో కలిసి వడ్డనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధన్ పట్టణంలో కులమ తాలకు అతీతంగా అందరం కలిసి మెలసి అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటామని అన్నారు. సోదర భావానికి ప్రతీకగా.. తాను ప్రతి ఏడు వినాయక మండపాల వద్ద సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహిస్తారని.. ఇది తనకు ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా వినాయక మండపం నిర్వాహకులు అన్నదాత మీర్ ఇలియాజ్ అలీని ఘనంగా సత్కరించారు. ఆయనకు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానం చేయడంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మీర్ ఇలియాజ్ అలీ తో పాటు హాజీ బిల్డర్ తదితరులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా రజక సంఘం యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం



**రాయికల్ సెప్టెంబర్ 5(జనం సాక్షి):** రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో శుక్రవారం రోజున రజక సంఘం యూత్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా డప్పు సన్నాయి వినాయ కునికి హారతి సమర్పిస్తూ జై బోలో గణేష్ మహరాజ్ కి నినాదాలతో ముందుకు వెళ్తూ గంగమ్మ ఒడిలో గణపయ్య నిమజ్జనం నిర్వహిం చడ ం జరిగింది. రజక సంఘం యూత్ సభ్యు లు ఆడపడుచులు ఆధ్వర్య ంలో భక్తిశ్ర ద్ధ లతో నిమజ్జనం చేయడం చాలా సంతో షం గాఉందనిరజకసంఘంసభ్యులుతెలిపారు.

## గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :** వినాయక నవరాత్రులను పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన 61 అడుగుల భారీ మట్టి గణపతిని అలాగే పట్టణంలోని టీచర్స్ కాలని, భూంనగర్, ఆర్యవైశ్య భవనం, స్వర్ణకార సంఘం, తిలక్ నగర్, జ్యోతినగర్, సుభాష్ నగర్, శ్రీ చైత్యన కాలని, రంగంపల్లి మరియు పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పలు మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో పాల్గొని భక్తులకు ప్రసాదం వడ్డించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**పెద్దపల్లి,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ కేక్ కట్టింగ్ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిలో భాగంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ వారిని ప్రిన్సిపల్ ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రొఫెసర్గా, మరియు వైస్ ఛాన్సలర్ మన దేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎనలేని సేవలు అందించారని, వారి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు తో సత్కరించడం జరిగిందని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు గొప్పగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకళాశాల అధినేత అల్లంకిశ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ జె రవీందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 11.27 కోట్లతో నూతన బి.టి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

పెద్దపల్లి,సెప్టెంబర్ 05(జనంసాక్షి) : పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం నుండి పెద్దరాతుపల్లి చెంచులవాడ మీదుగా రూ 10 కోట్ల రూపాయలతో మరియు ఎలిగేడు మండలం నర్సాపూర్ శివాలయం నుండి రాములపల్లి వరకు రూ 1.27 కోట్ల రూపాయలతో నూతన బి.టి రోడ్ల నిర్మాణాలకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్కారుతోనే అభివృద్ధి మరియు సంక్షేమం నడుస్తుందని అలాగే పెద్దపల్లి నియోజకవర్గానికి రూ 11.27 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మరియు జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు. నూతన బి.టి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేపించినందుకు ఎమ్మెల్యే. విజయరమణ రావు కి మండలాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## ఉపాధ్యాయులకు ఘన సత్కారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ను పురస్కరించుకొని మండల పరిధిలోని గర్రెపల్లిలో తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలోని 30 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, లెక్చరర్లను క్లబ్ ప్రతినిధులతో కలిసి అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు సహకారంతో జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జూపల్లితిరుమల్ రావు రానున్న బతుకమ్మ పండుగ దృష్ట్యా 100 కోలాటం కోలలను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ గొప్ప విద్యావేత్త, పండితుడు, తత్వవేత్త, దేశ మొట్ట మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా దేశానికి విశేషమైన సేవలను అందించిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5 ను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుం టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, పూసాల సాంబమూర్తి, తమ్మనవేని సతీష్, పూసాల రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, లెక్చరర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 10 నుంచి 100 శాతం ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :** సెప్టెంబర్ 10 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు , టీచర్ల హాజరు శాతం నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు, విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల హాజరు కేవలం 60 నుంచి 65 మధ్యలో మాత్రమే ఉంటుందని, ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 10 నుంచి విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు 100 శాతం ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా జరగాలని దీనిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను యూ.డి.ఐ.సి నందు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. పాఠశాలలకు కేటాయించిన స్కావెంజర్ ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్కావెంజర్ సంబం ధించిన మూడు నెలలు జీవిత భత్యాల చెల్లించామని, పండగ ముందుగానే మరో 3 నెలల జీతం అందిస్తామని కలెక్టర్ తెలిపా రు. భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ప్రస్తుతం అంటూ వ్యాధులు , సీజనల్ వ్యాధులు అధికంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని , పిల్లలకు అందించే ఆహారం పాఠశాల పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన వసతుల కల్పనకు ప్రతిపాదనలు ఇంజనీరింగ్ అధికారులతో సమయం చేసుకుంటూ తయారు చేయాలని అన్నారు. విద్యార్థులకు నిర్వహించిన బేస్ లైన్ పరీక్షల్లో వచ్చిన ఫలితాలను పరిశీలించి విద్యా ప్రమాణాలు పెరిగేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం నిర్దేశించుకున్న అకాడమిక్ లక్ష్యాలను ఏ విధంగా పూర్తి చేయాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కనీసం 80% విద్యార్థులకు విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠ్యాంశాల బోధనలో బెస్ట్ టిఎల్ఎం ఫాలో చేయాలని అన్నారు. పిల్లలు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా చూడాలని, పిల్లల గ్రహణ శక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పిల్లల పదజాలం పెరిగేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావేశాల్లో వచ్చే సూచనలు సలహాలను క్రోడీకరిస్తూ రాబోయే 2 నెలల కాలంలో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించు కోవాలని కలెక్టర్ సూచించారు. మన పాఠశాలల్లో అందే విద్యా ప్రమాణాల పురోగతి రెగ్యులర్ గా పరీక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఓ షేక్, మండల విద్యాశాఖ అధికారులు , హెడ్మాస్టర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంబంధిత అధికారులతో గణేష్ నిమజ్జనం పై సమీక్ష సమావేశం

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి .వాణిశ్రీ



**పెద్దపల్లి,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ,, ప్రోగ్రాం అధికారులు దృశ్యమాధ్యం (విర్చువల్) ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులతో గణేష్ నిమజ్జనం సంసిద్ధత మరియు వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ రామగుండంలో గోదావరిఖని బ్రిడ్జ్ మరియు గోదావరిఖని చౌరస్తా, అంతర్గాం మండలంలో గోలివాడ, పెద్దపల్లిలో ఎల్లమ్మ చెరువు, సుల్తానాబాద్, మంథని ల యందు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసుటకు సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగినది అని అన్నారు. సంబంధిత వైద్యాధికారులు ఈ శిబిరం లలో తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు వారి వారి కార్యక్రమాలను సమీక్షించి ఇంకా మెరుగు పరచడానికి సూచనలు చేశారు. అన్ని జ్వరం కేసులకు డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు చేయాలని, అందులో పాజిటివ్ వచ్చిన వారి శాంపిల్స్ ను ఏలీసా టెస్ట్ కొరకు టి -హబ్ కు పంపించి, నిర్ధారించిన తరువాత తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసు నిర్దారణ అయిన ఇంటి చుట్టు ప్రక్కల 50 ఇండ్లలో ఫీవర్ సర్వే చేయాలని, లార్వా బ్రీడింగ్ సోర్సెస్ గుర్తించి తొలగించాలని అని అన్నారు. దోమలు పెరగకుండా కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. బి.శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్ మరియు వైద్య అధికారులు పాల్గొన్నారు.

## గణిత, సైన్స్ జిల్లా స్థాయి టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

### విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం



పెద్దపల్లి,సెప్టెంబర్ 05(జనంసాక్షి) : రాష్ట్రీయ ఆవిష్కార అభయాన్ కార్యక్రమంలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పెద్దపెల్లి జిల్లా స్థాయి గణిత, సైన్స్ క్విజ్ క్లబ్ కోసం జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ బుధవారం పెద్దపల్లి బాలికల జడ్పిహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ పిఎం షేక్, డి సి ఈ బి సెక్రటరీ డి. హనుమంతు, మండల విద్యాధికారి టి సురేందర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అరుణ పాల్గొని ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన సుమారు నూట యాభై మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ పాల్గొన్నారు. పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల నుండి ప్రాథమికోన్నత స్థాయిలో ఐదుగురు, సెకండరీ స్థాయిలో ఐదుగురు విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు. సెకండరీ పాఠశాల స్థాయిలో బి. విక్రాంత్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), కే. భువన శ్రీ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), ఎన్. పరమేష్ (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని), ఎస్. శ్రీ చరణ్ పీఎం శ్రీ (జెడ్పిహెచ్ఎస్ పొత్కపల్లి), పి. అఖిల్ (టి జి ఎం ఎస్ లింగాపూర్),ఎలమెంటరీ స్థాయిలో బీ. ఠాగూర్ (జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ మంథని),ఎం. సిద్ధార్థ్ (జడ్పిహెచ్ఎస్ వెంకటరావుపల్లి), ఎండి సాదుల్లా బడా (జెడ్పిహెచ్ఎస్ కనుకుల),సిహెచ్. చైత్ర (జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పెద్దపల్లి), సిహెచ్ విజ్ఞ సాయి (టి జి ఎం ఎస్ ధరియాపూర్) రాష్ట్రస్థాయి గణిత, సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి మాధవి అభినందించి, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు బహుకరించారు. నిర్వహించి రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో గణిత ఫోరం సభ్యులు పి.హరి ప్రసాద్, అబ్దుల్ రావు, భరత్ రెడ్డి, జి. మోహన్, భౌతిక శాస్త్ర ఫోరం సభ్యులు జక్కం శ్రీనివాస్, ఆర్. రాజేశ్వరరావు, కే. జగదీశ్వర్ రెడ్డి, వంశీకృష్ణ, జీవశాస్త్ర ఫోరం సభ్యులు జి. అంజన్ కుమార్, సాధన, కె. మహిపాల్ రెడ్డి, డి. శంకరయ్య పాల్గొన్నారు.

## గణపతులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పడాల అజయ్ గౌడ్



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి)** : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం,మండలంలోని నర్సయ్య పల్లి,గాంధీ నగర్, బొంతకుంట పల్లి, గర్రెపల్లి, భూపతిపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పడాల అజయ్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొలి పూజ నుండి,వినాయక నిమజ్జనం వరకు సుల్తానాబాద్ రూరల్ మండల పరిధిలోని 27 గ్రామాలలో కొలువైన వినాయక మండపాలను దర్శించే భాగ్యం కలిగినందుకు చాలా గర్వ కారణంగా ఉందన్నారు.గణ నాథుడి దీవెనలు మన సుల్తానాబాద్ మండల గ్రామాల పరిధిలో వున్న ప్రజలందరి పైన ఉండాలని మనస్పూర్తిగా కోరారు. గణేష్ నిమజ్జనం కార్యక్రమం తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి. ప్రశాంత వాతావరణంతో పాటు , మద్యం సేవించకుండా రాత్రి కాకముందే నిమజ్జనం చేసుకొని ఇంటికి వెళ్లాలని భక్తి, శ్రద్ధలతో ఆ గణ నాథుడి కి వీడ్కోలు చెప్పాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు,మాజీ సర్పంచ్ లు రాజేశ్వర్ రావు, తిరుపతి, కవ్వంపల్లి తిరుపతి,పద్మనాయక వెల్మ సంఘం డైరెక్టర్ మాధవ రావు,శ్రీధర్ రావు డీసీఎంఎస్,మాజీ డైరెక్టర్ జానీ,కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లిచక్రధర్ మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ ప్రముఖులు, మహిళా భక్తులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్‌షా చిత్రపటాలకు పాలాభిషేకం



**మల్లాపూర్, సెప్టెంబర్05( జనం సాక్షి)** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ భారీగా తగ్గించిన సందర్భంగా శుక్రవారం మల్లాపూర్ మండలం మొగిలిపేట్ గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ మరియు ఇందుర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ లా చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన భారతీయ జనతా పార్టీ మల్లాపూర్ మండల శాఖ ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికీ ఏదైతే కేంద్ర పరిధిలో ఉన్న జిఎస్టి బారాన్ని భారీగా తగ్గించారు ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే వ్యవసాయం ఉపకరాలపైన విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ పైన అవసరమైన బీమా వ్యవస్థల పైన ఆరోగ్యానికి ఉపయోగపడే ఔషధాల పైన ప్రతిరోజు ఉపయోగించి నిత్య అవసరాల వస్తువుల పైన మధ్యతరగతి ప్రజల కలల సహకారం కొరకు కారులో మరియు రోజు ఉపయోగించి ఎన్నో ప్రజా అవసరాలకు భారం తగ్గించేలా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనాన్ని కలుగజేసారన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు శివరాత్రి వెంకటేష్, ఉపాధ్యక్షులు మోరపాక ధర్మరాజు, కానుగంటి గంగిరెడ్డి వనతడుపుల రమణాచారి గోల్కొండ బాపూజీ మాసుల రాకేష్ బుర్ర భీమన్న రాణవేణి లింబాద్రి గోల్కొండ గంగాధర్ వంగ శ్రీనివాస్ న్యామతాబాద్ రాజ్ కుమార్ మోకు సంజీవ్ బంటు మారుతి మేడి రవీందర్ పీట్ల సాయిరాం పుల్లా హరీష్ దుంపెట నర్సిరెడ్డి గోల్కొండ లింగారెడ్డి ఆర్మూర్ రమేష్ గంగవ్వ శాంతక్క తదితరులు పాల్గొన్నారు

## నేడు సమగ్ర శిక్ష కళా ఉత్సవాలు - 2025

### రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం మండల స్థాయి సమగ్ర శిక్ష కళా ఉత్సవాలు - 2025 నిర్వహించానున్నామని రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సెప్టెంబర్ 6 న శనివారం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్క కేటగిరి నుండి ఒక్కొక్క అంశం పై ప్రదర్శనలను ఎంపిక చేసి ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించే అంశంపై , పాఠశాల పేరు, మండలం పేరు విద్యార్థుల పేర్లు, కేటగిరి పేరు, అంశానికి సంబంధించిన థీమ్, క్లుప్తంగా వ్రాసి సెప్టెంబర్ 6వ తేదీ లోగా జిల్లాకు పంపనున్నామని అయన పేర్కొన్నారు. . జిల్లా లెవెల్లో జరిగే కళాఉత్సవాలు జరిగే తేదీలు త్వరలో తెలియజేస్తామని ఆయన తెలిపారు.వోకల్ మ్యూజిక్ సోలో, వోకల్ మ్యూజిక్ గ్రూప్,ఇన్స్టుమెంటల్ మ్యూజిక్ సోలో(మెలోడిక్) ,ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ సోలో ( రిథమిక్ ఇన్స్ట్రుమెంట్), ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ గ్రూప్, డాన్స్ సోలో ( క్లాసికల్ ),డాన్స్ గ్రూప్ ( ఫోక్, ట్రైబల్ ) నాన్ ఫిలిం,థియేటర్ గ్రూప్ ( షార్ట్ ప్లే, రోల్ ప్లే, మిమిక్రీ , మైమ్ )విజువల్ ఆర్ట్స్ సోలో 2 డి,విజువల్ ఆర్ట్స్ 3 డి,విజువల్ ఆర్ట్స్ గ్రూప్,ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ ప్రదర్శనలు ఉంటాయని అని తెలిపారు. ఈ పోటీలు 9 వ, 10వ తరగతి ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే నని అయన వివరించారు.



## ఉత్తమ వినాయక మండపంగా ఎంపికైన ఫ్రెండ్స్ స్టార్ యువజన సంఘం

**మల్లాపూర్, సెప్టెంబర్045( జనం సాక్షి)** మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ఫ్రెండ్స్ స్టార్ యువజన సంఘం ఉత్తమ వినాయక మండపముగా ప్రథమ బహుమతి అందించినట్లు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్ల శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనా రాయణను అభినందించారు ఎంపిక చేయడానికి ముఖ్య కారణం పూర్తిగా సహజ సిద్ధంగా ప్రకృతితో వరి పైరుతో మర్రిచెట్టు ఊడలతో అందంగా అలంకరించడం వల్ల ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ నిమజ్జనా కార్యక్రమాన్ని కూడా పూర్తిగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా ప్రతి కుటుంబానికి మట్టి వినాయకుని తో తయారైన మొక్కలను ప్రతి కుటుంబానికి అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఈ నిమజ్జన కార్యక్రమానికి అందరిని ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత లక్కడి రాజు, రాజశేఖర్ నరేంద్ర రాజు భూమ రాజేష్ శంకర్ శ్రీధర్ లక్ష్మణ్ మారుతి పాల్గొన్నారు.

## పలు వినాయక మండపాలను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) : వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు శుక్రవారం నిమజ్జనాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపీపీ పాల రామారావు, బోయిని రాజ మల్లయ్య, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సూర శ్యామ్, తదితరులు మండలంలోని గర్రెపల్లి, రేగడి మద్దికుంట, భూపతిపూర్, నారాయణ రావు పల్లి, గొల్లపల్లి గ్రామాలలోని వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో పాల్గొని వంటలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో అన్ని వర్గాల కలయికతో నిర్వహించుకోవాలని సూచించారు. విగ్నేశ్వరుని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో పాడిపంటలతో వెలసిల్లాలని కోరారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాలలో మండలంలోని అన్ని గ్రామాలలో జరుగుతున్న వినాయక నిమజ్జన కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని జూపల్లి సందీప్ రావు పిలుపునిచ్చారు. వినాయకుల ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీటీసీ గుర్రం సంపత్, సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు కనకం శేఖర్, మొలుగూరి అంజయ్య గౌడ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బెస్ట్ లెక్చరర్ అవార్డు అందుకున్న బండారి కమలాకర్




సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ లెక్చరర్ బండారి కమలాకర్ కు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి బెస్ట్ లెక్చరర్ అవార్డును అందు కున్నారు. జిఎస్పి ఇండియా గురు స్టూడెంట్స్ పేరెంట్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవార్డుకు ఎంపిక చేశారు. బండారి కమలాకర్ కు అవార్డు రావడం పట్ల పలువురు లెక్చరర్లు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా గణపతి నిమజ్జనం



సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్న ప్రజలు శుక్రవారం గణ పతి నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గణపతి మండపాల నుండి విఘ్నేశ్వరున్ని ప్రత్యేక పూజల అనంతరం భాజ భజంత్రీలతో సంస్కృతి సాంప్రదాయ బద్దంగా భారీ ర్యాలీలతో పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. జై బోలో గణపతి అంటూ నినాదాలు చేస్తూ కేరింతల మధ్య గణపతి నిమజ్జనోత్సవం నిర్వహించారు. సిఐ సుబ్బారెడ్డి ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలోని విగ్నేశ్వరున్ని భక్తి భవంతో తోడుకొని పెద్ద చెరువు వద్దకు వెళ్లారు. పలు కార్యక్రమాలలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమానికి పెద్ద చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి)** : మిలాద్ -ఉన్ -నబీ ని పురస్కరించుకొని మహ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని ఆలంగీర్ మజీద్ లో శుక్రవారం, మజీద్ కమిటీ అధ్యక్షుడు యూసుఫ్ అలీ బేగ్ (పుచ్చు) ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు స్థానిక ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ లో పేషెంట్స్ కు, పేదలకు పండ్ల పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి,ఓదెల దేవస్థానం డైరెక్టర్ సామల యమున,హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమానికి ముందు డైరెక్టర్ యమున హరికృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ గోరే, ఎండి. వసీం, ఆసిఫ్, ఎండి. బాబార్, నయిూం, సాజిద్, మేరాజ్, అతిక్, సల్మాన్ యువకులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**రుద్రంగి సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**రుద్రంగిలో లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రంగి వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారతీ ఎయిర్టెల్ సంస్థ ద్వారా తెలంగాణ నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడిన లయన్ అంబటి శంకర్, ఇటీవల పిఎస్ హెచ్ఎం గా పదోన్నతి పొందిన లయన్ ధర్మపురి శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు లయన్ మర్రిపల్లి అంతయ్య లను సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్ సభ్యులు మాట్లాడుతూ... వృత్తులలో కెల్లా ఉన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి కొనియాడారు. ఇండియా మొత్తంలో నుండి భారతి ఎయిర్టెల్ సంస్థ ఎంచుకున్న ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయుల్లో మన తెలంగాణ నుండి ఏకైక ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోబడిన అంబటి శంకర్ మన లయన్ మెంబర్ కావడం మనకి గర్వ కారణం అని కొనియాడారు. ఈ సమావేశంలో లయన్ బండి యాదగిరి, లయన్ తీపి రెడ్డి వెంకట్ రెడ్డి,లయన్ కె. దేవేందర్ రావు, లయన్ అంబటి శంకర్, లయన్ ఎర్రం గంగ నరసయ్య, లయన్ పుట్టుకపు మహేష్ , లయన్ ధర్మపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వంగ ప్రకాష్ గౌడ్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**రామడుగు (జనంసాక్షి):**జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగ ర్‌లోని వాగీశ్వరి డిగ్రీ కళాశాల నిర్వహిఒచిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో నగరం లోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల పీఈటీగా పని చేస్తున్న వంగ ప్రకాష్ గౌడ్‌కు ముఖ్య అతిథులు బుర్ర మధుసూదన్ రెడ్డి, హాస్య నటులు రాదండి సదయ్య , పిర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ డా ॥ మురళి జి ఎస్ పి అధ్యక్షుడు గంగారపు మల్లేశం, చేతులమీదుగా శాలువ, ప్రశంస పత్రం, జ్ఞాపిక ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు

# ఐదు నెలలుగా కమీషన్ లేక

### నిరసన వ్యక్తం చేస్తూ షాపు మూసివేసిన హన్మాజీపేట రేషన్ డీలర్



**వేములవాడ (జనంసాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమీషన్లు చెల్లించకపోవడంపై ఆగ్రహించిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు, వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేటలో శుక్రవారం ఒక్కరోజు బంద్ నిర్వహించారు. రేషన్ డీలర్ సిద్ధంశెట్టి రాజ్యలక్ష్మి శ్రీనివాస్ నేతృత్వంలో చేపట్టిన బంధు సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రేషన్ డీలర్‌కు రూ.5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచినా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, ఉన్న కమీషన్లు కూడా ఐదు నెలలుగా బకాయిలుగా ఉంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ముఖ్యమైన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను ఇలా నిర్లక్ష్యం చేస్తే, డీలర్ల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపులను ఒకరోజు బంద్ చేస్తున్నట్లు అయన తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ జన్మదిన వేడుకలు

**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలను కమాన్పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్, పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీలు కోలేటి మారుతి, మల్యాల రామచంద్ర గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ రఫీక్, నాయకులు రంగ సత్యనారాయణ ,కిషన్ రెడ్డి, ముస్తాక్, కిష్టమూర్తి, బొల్లపల్లి తిరుపతి,నగునూరి నర్సయ్య గౌడ్, ఇనగంటి మురళి, మహేష్ గౌడ్,ప్రభాకర్ రావు, కుక్క రవి, అనవేన లక్ష్మీరాజం, నర్సయ్య, గోడిసేల స్వామి, మహమ్మద్ ముజహిద్, బోనాల సత్యం తదితరులు జన్మదిన వేడుకలు పాల్గొన్నారు.

# అంటువ్యాధులు,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నాగిరెడ్డిపేట్ సెప్టెంబర్ 5 జనం సాక్షి...**నాగిరెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం పరిధిలోని మాల్తుమ్మెద గ్రామములో స్థానిక వైద్యాధికారి సృజన్ కుమార్ పర్యవేక్షణలో ఎల్లారెడ్డి డివిజన్ సబ్ యూనిట్ అధికారి పాశం గోవిందరెడ్డి ఆధ్వర్యంలో దోమల యొక్క లార్వా,దోమల నివారణ చర్యలు,దోమలు పుట్టకుండా-దోమలు కుట్టకుండా అవగాహనా కలిగించడం జరిగింది. భారీ వర్షాల కారణంగా ప్రజలు తమ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతంలో శుభ్రంగా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇంటి పరిసర ప్రాంతాలలో పాత ఇనుప సామాన్లు,ప్లాస్టిక్ సామాన్లు,కొబ్బరి చిప్పలు,వాడి పాడేసిన కొబ్బరి బొండాలు,ప్లాస్టిక్ గ్లాసులు,పాత రుబ్బు రోళ్లు,పాత టైర్లు ఇవన్నీ దోమలకు ఉత్పత్తికి ప్రధాన స్థావరాలన్నారు. వర్షాకాలం కారణంగా ఈ వస్తువులలో వర్షము నీరు నిలువ ఉండి దోమలకు ఉత్పత్తి స్థావరాలుగా మారుతాయనీ కావున ప్రజలు తమ పరిసర ప్రాంతములలో పనికిరాని వస్తువులన్నింటిని తొలగించవలసినదిగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రోజు వాడుకునే నీటి డ్రమ్ములు కుళ్లాయిలు,సిమెంట్ తొట్టీలు వారానికి రెండు పర్యాయములు శుభ్రంగా కడుక్కొని,రెండు,మూడు గంటలు ఆరబెట్టి తిరిగి నీళ్లు నింపుకొని వాటిపైన మూతలు పెట్టవలసినదిగా తెలియజేశారు. మూతలు పెట్టిన యెడల దోమలు గుడ్లు పెట్టడానికి అవకాశం ఉండదనీ దోమలు పుట్టకుండా-దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా శరీరము నిండా దుస్తులు ధరించవలెను చిన్న పిల్లలు,గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని,దోమల నివారణకు ఆల్ అవుట్,వేపాకు పొగ మరియు ఇతర నివారణ సాధనాల ద్వారా దోమలు కుట్టకుండా చేసుకోవాలన్నారు. అదేవిధముగా ఈ సీజన్లో ఫ్రిజ్లో పెట్టిన చల్లని ఆహార పదార్థాలు బుజించరాదనీ ఎప్పటికప్పుడు వేడి ఆహార పదార్థాలు భుజించవలెను. కాచి చల్లార్చిన నీటిని సేవించవలనీ గ్రామములో ఎవరికైనా అనారోగ్య సమస్యలు వచ్చిన ఎడల వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్త,ఎమ్.ఎల్.హెచ్.పి. దేవిదాస్,సాయమ్మ లేదా ఆశ కార్యకర్తలను సంప్రదించాలన్నారు. ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్యసేవలు పొంది,ప్రైవేటు ఆసుపత్రులలో అనవసరమైన వైద్య ఖర్చులు పెట్టుకొని అనారోగ్యం పాలుకావద్దని సూచించారు. ఈ కార్యక్రమములో ఎమ్.ఎల్. హెచ్. పి.ఎమ్. దేవిదాస్, ఆరోగ్య కార్యకర్తల సాయమ్మ, జ్యోతి ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**వేములవాడ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర, ఎలక్ట్రికల్, వంట సామాగ్రి తదితర వస్తువులపై జీఎస్టీ తగ్గించిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సిగ్గు ఎగ్గు లేకుండా కేంద్ర%శీ% నిధులతో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్ బియ్యం తమదేనని ప్రచారం చేయడం సిగ్గుచేటు, మధ్యతరగతి కుటుంబాల భారం తగ్గించి దేశీయ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించేలా జీఎస్టీ తగ్గించిన మోదీ నిర్ణయం అభినందనీయం అన్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ తగ్గించడం మోదీ దూరదృష్టి నాయకత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, పిన్నింటి హనుమంతులు, వాసం మల్లేశం యాదవ్, ఇల్లందుల వెంకటేశం, మెరుగు లక్ష్మణ్, కటకం శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, జవ్వాజీ రాజశేఖర్, నాంపల్లి వివేక్ రెడ్డి, సాయి, రేగుల శ్రీకాంత్, సత్యం, గుడిసె మనోజ్, రాధిక పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ వాణి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అవగాహన

**ముస్తాబాద్ సెప్టెంబర్ 05( జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శ్రీవాణి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు పెద్ది గారి శ్రీనివాస్ పద్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మాట్లాడుతున్న డాక్టర్ శివతేజ దంత వైద్య నిపులు విద్యార్థులు గాని పెద్దలు గాని ప్రతి ఒక్కరు రోజుకు రెండుసార్లు రా టూత్ పేస్ట్ వేసి పండ్లు శుభ్రంగా చేసుకుంటే ఉంటామని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా క్లీనింగ్ హాస్పిటల్ కు వచ్చి చూసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గౌతమ్ రావు, ప్రిన్సిపాల్ జోసఫ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు






## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 5 జనం సాక్షి...**మండలంలోని వెంకంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అకిడి సుభకర్ రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనందున మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి మరియు మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ దుండిగల్ నర్సింలు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మనోధర్యంతో ఉండి ముందుకు సాగాలని ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మంగలి యాదగిరి, ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొమిరెడ్డిఉన్నారు.

## ఉద్యోగుల ఇబ్బందిపై ఆరా

### ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05 (జనం సాక్షి)** :కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ కేంద్రంలో కామారెడ్డి ఈయమ్ఈ 108, 102, 1962 వాహనాలను ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని అంబులెన్సుల యందు పరికరాలను పరిశీలించారు. అంబులెన్సు ఉద్యోగులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబులెన్సు ఉద్యోగులు ప్రసాద్, శివకుమార్, పుందరికం, రాజు, కమలాకర్, రమేష్, సుభాష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో ఘనంగా గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం

**పాతబజార్ నెంబర్ 1 గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి బండి**

**టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు... భారీగా తరలివచ్చిన భక్తులు..**

**ప్రశాంత వాతావరణంలో గణనాథులను నిమజ్జనం చేయాలని కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** కరీంనగర్ లో శుక్రవారం రోజు సాయంత్రం ఘనంగా గణేశ్ నిమజ్జనోత్సవాలు ప్రారంభమయ్యాయి. నగరంలోని పాతబజార్ వద్ద ఏర్పాటు చేసిన నెంబర్ వన్ (1 )గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాతే గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రారంభం కావడం ఆనవాయితీగా 1946లో ప్రారంభమైన ఈ సాంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పాతబజార్ నెంబర్ 1 గణేష్ మండపం వద్దకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భక్తులు వినూత్న రీతిలో బండి సంజయ్ కు స్వాగతం పలికారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో విధులు నిర్వహించిన పోలీసులను శాలువా కప్పి సన్మానించారు. అక్కడి నుండి నేరుగా కరీంనగర్ లోని టవర్ సర్కిల్ వద్దకు విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. మరోవైపు టవర్ సర్కిల్ వద్దకు భారీగా భక్తులు తరలివచ్చారు. యువకులు, చిన్నారులతో టవర్ సర్కిల్ కోలాహలంగా మారింది. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలతో టవర్ సర్కిల్ సందడిగా మారింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా పూజలు అందుకున్న వినాయకుడు శుక్రవారం రోజు కరీంనగర్ లో నిమజ్జన ఉత్సవాలకు సిద్ధమయ్యారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. గత 79 సంవత్సరాలుగా పాతబజార్ లోని నెంబర్ 1 వినాయకుడికి పూజలు చేసిన తరువాతే మిగిలిన గణేశ్ విగ్రహాలన్నీ టవర్ సర్కిల్ మీదుగా నిమజ్జనోత్సవాలకు వెళ్లడం సాంప్రదాయంగా వస్తోంది. ఈసారి గణేశ్ మండపాల సంఖ్య పెరిగింది. ప్రతి ఇంట్లో, అపార్ట్ మెంట్లలోనూ గణేశ్ విగ్రమాలను ప్రతిష్టించారు. భక్తియుత వాతావరణంలో జై గణేశ్, జై శ్రీరాం, భారతమాతాకీ జై నినాదాల మధ్య ప్రశాంతంగా నిమజ్జన ఉత్సవాలను జరుపుకుందా మని, దయచేసి తప్పుడు ప్రచారాలను నమ్మకండి, పోలీసులు, అధికారులకు సహకరించాలని కోరుతున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా అంబటి రవి, సంజీవరెడ్డి ఎంపిక

**కథలాపూర్ సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న 61 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ లుగా సత్కరించుటకు జాబితా విడుదల చేయడం జరిగింది. అందులోని కథలాపూర్ మండలం నుండి జడ్పిహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ సంజీవరెడ్డి, మరియు ఐ ఎఫ్ ఎల్ బొమ్మన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపిక కావడంతో పలువురు టీచర్లు అభినందించారు.

## వినాయక నిమజ్జన ఉత్సవాలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్**

**మంథని, (జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్ లో వినాయక నిమజ్జనం కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాట్లను సమీక్షిస్తూ, నిమజ్జన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, ఎస్సై కొట్టే ప్రసాద్ తదితరులతో కలిసి ప్రారంభించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచయతీ కార్యదర్శి తో పాటు మాజీ సర్పంచ్ లు ఆకుల ఓదెలు, బొల్లపల్లి శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్, అబ్దుల్ రఫీక్, కిషన్ రెడ్డి, ముస్తాక్, గడప కృష్ణ మూర్తి, మల్యాల మహేష్, నాగునూరి నర్సయ్య, అనవేణి లక్ష్మీరాజం, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతన విద్యుత్ దీపాల ప్రారంభం వాగు వంతెన వద్ద తాసిల్దార్ రేణుక చావాన్ ప్రారంభించారు

గాంధారి, సెప్టెంబర్ 5 (జనం సాక్షి)

గాంధారి మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరక పెద్ద వాగువంతెనపై నూతన విద్యుద్దీపాలను శుక్రవారం స్థానిక తహసీల్దార్ రేణుకా చవాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్ద వాగు వంతెన వినాయక విగ్రహాల నిమజ్జనం, అలాగే బతుకమ్మ పండగ సందర్భంగా బతుకమ్మలు పెద్ద వాగులోనే వేస్తారని పేర్కొన్నారు. ఈ తరుణంలోనే... నూతన విద్యుద్దీపాలు ఏర్పాటు చేయడం వలన పండగలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, చొరవతో ప్రత్యేక దృష్టి సారించి నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి నూతన విద్యుద్దీపాల స్విచ్ ఆన్ చేసి ప్రారంబించారు.. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ సాయికుమార్, మాజీ ఎంపీపీ ఆకుల శ్రీనివాస్, స్థానిక ఎస్ఐ ఆంజనేయులు, సీనియర్ నాయకులు తూర్పు రాజులు, కామెల్లి బాలరాజ్, గాండ్ల లక్ష్మణ్, బొమ్మని బాలయ్య, సంజీవ్,గడ శంకర్, సంగని బాబా, అహ్మద్, గంగి రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ నాగరాజ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం

### 10వతరగతి విద్యార్థులు 1993- 94 బ్యాచ్- మేము సైతం ఉన్నామంటూ

**గాంధారి సెప్టెంబర్ 5(జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో మహా అన్నప్రసాద కార్యక్రమం మేము సైతం ఉన్నామంటూ 10వ తరగతి పూర్వ విద్యార్థులు 1993- 94 బ్యాచ్ ప్రతి సంవత్సరం 9 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం మేము ఉన్నామంటూ ముందుకు వచ్చి విజయప్రదం చేశారు. అందరూ ఆహ్వానితులే...గణపతి నవరాత్రులు పురస్కరించుకొని,శుక్రవారం రోజున మన గాంధారి పట్టణంలో గణపతి శోభాయాత్ర సందర్భంగా మహా అన్న ప్రసాద కార్యక్రమం 1993- 94) వారి ఆధ్వర్యంలో నిర్వహించరు. ఈ పుణ్యకార్యక్రమానికి గాంధారి మండల ప్రజలు పుర ప్రముఖులు, గణపతి మండపాల నిర్వాహకులు, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది,గ్రామపంచాయతీ పాలకవర్గము సిబ్బంది,పోలీస్, ఫారెస్ట్, అగ్నిమాపక శాఖల సిబ్బంది,పట్టణంలోని యువజన సంఘాల యువకులు, మహిళా సంఘ సభ్యులు, అందరూ పాల్గొని ఈ మహా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. గాంధారి మండల ప్రజలు అన్న ప్రసాదాన్ని స్వీకరించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు, బాలరాజ్, స్థానిక ఎస్సై ఆంజనేయులు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, తాజామాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, బిఆర్ఎస్ నాయకులు, వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కిటికీ ల అద్దాలను పగులగొట్టిన దుండగులను శిక్షించాలి

**ముస్తాబాద్ సిప్టంబర్ 05 (జనం సాక్షి):**



ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రం ఇందిరమ్మ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం కిటికీ అద్దాలను గుర్తు తెలియని దుండగులు మద్యం సేవించి రాళ్లతో కిటికీ అద్దాలను పగులగొట్టారు ప్రజలకు ఆరోగ్య అవసరాలకు ఉపయోగపడే ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే కొంతమంది దుండగులు కిటికీ అద్దాలను ధ్వంసం చేసిన చేసినట్లు పోలీసులకు సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ భూమయ్య. సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించి దుండగులను త్వరలోనే పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని అన్నారు.

# కాలేశ్వరం లేకుంటే సిరిసిల్ల మెట్ట ప్రాంతానికి నీళ్లు వచ్చేవా

## ఎద్ద డి నరసింహారెడ్డి

**ముస్తాబాద్ డిసెంబర్ 05 (జనం సాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబాద్ పట్టణంలో ప్రతి వార్డులో కాళేశ్వరంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు చుక్క నీరు కూడా ఎక్కడ కూడా కనిపియ్యలేకపోవడంతో నేర్రలు పెట్టిన భూమి చూసి కన్నీరు పెట్టుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సిరిసిల్ల మెట్ట ప్రాంతానికి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా ఎగువ మానేరుకు ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించే ప్రయత్నం మొదలుపెట్టారు . 10 సంవత్సరాల కాలంలో మల్లన్న సాగర్ నుండి ముస్తాబాద్ కు వ్యవసాయానికి నీరు అందించిన ఘనత చంద్రశేఖర రావుకు దక్కింది. ఇవ్వాలా




కాంగ్రెస్ నాయకులకు కళ్ళు కనబడుట లేవా రెండు సంవత్సరాలు పూర్తయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చెల్లి గవ్వ పని కూడా పూర్తి చేయలేదు. కాలయాపన చేస్తూ రైతులకు యురియా అందియలేని ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు లేకుంటే ఇవన్నీ ఎక్కడివి అన్నారు ఈ కార్యక్రమంలో చెవుల మల్లేష్ యాదవ్ ,మెంగని మనోహర్, శీలం స్వామి, బిఆర్ ఎస్ పార్టీ పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక శోభాయాత్ర





**పిట్లం సెప్టెంబర్ 05(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలో వినాయకుల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడు గురువారం నాడు నిమజ్జనానికి బయలుదేరాడు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడిని శోభయాత్ర ఘనంగా నిర్వహించారు .అనంతరం విగ్నేశ్వరుని వద్ద తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న మహా లడ్డు ప్రసాదాన్ని వివిధ మండపాలలో వేలం పాట వేశారు. ముకుంద రెడ్డి కాలనీలో వేలం పాట పోటా పోటిగా సాగాయి. ఈ వేలంపాటలో నారాయణఖేడ్ కు చెందిన జిత్తు పటేల్ రికార్డు స్థాయిలో 5,11,000 లకు లడ్డు మహాప్రసాదాన్ని దక్కించుకున్నారు .అలాగే ఆర్యవైశ్య మండలి ఆధ్వర్యంలో సాగిన లడ్డు వేలంపాటలో సాయి రియాల్టర్ గ్రూప్ కు చెందిన సభ్యులు 1,11,111 రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు .ఈ కార్యక్రమంలో ప్రజలు మరియు గణేష్ మండపాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# నేడు 600 బస్తాల యూరియా పంపిణీ

## మంథని అగ్రికల్చర్ ఏడిఏ అంజని



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం డీసీఎంఎస్ బట్టుపల్లి లో ఏక్లాస్పూర్, ఖానాపూర్ రైతులకు, ఏ ఆర్ ఎస్ కె గోపాల్పూర్ లో గోపాల్పూర్, చిన్నోదల ,పెద్దోదల రైతులకి, డీసీఎంఎస్ పోతారంలో నాగారం, పోతారం, ఉప్పట్ల విలోచవరం లో ఉన్న రైతులకు శనివారం యూరియా డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 30 మెట్రిక్ టన్నుల యూరియా అనగా 600 బస్తాలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందని, గ్రామంలో ఎవరికైతే ఏ ఆర్ ఎస్ కె, డిసిఎంఎస్ సెంటర్లు అందుబాటులో లేని గ్రామాల వారు ఏఈఓ ల ద్వారా పర్మిట్స్ రాయించుకోవాలని వారికి సోమవారం మంథని మండలంలో గ్రామాల వారిగా అలాట్ చేసిన డీలర్ షాపులో పంపిణీ చేయడం జరుగుతుందని ఏడిఏ తెలిపారు.

# ఈనెల 8న ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 5 జనం సాక్షి:**
మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎస్ హెచ్విఆర్ పై ఈనెల 8న శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు.మండలంలోని సమస్త ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత కేజీబీవీ మోడల్ స్కూల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నం రెండు గంటల లోపు గోపాల్పేట జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించే స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి వివరించారు.

# హుజురాబాద్ లో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

- మిన్నంటిన గణపతి బప్పా మోరియా నినాదాలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- కిటకిటలాడిన పురవీధులు
- కాకతీయ కెనాల్ లో క్రేన్ తో నిమజ్జనం
- అర్ధరాత్రి దాటే వరకు సాగిన కార్యక్రమం





**హుజురాబాద్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
గణేష్ నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలో వాడవాడల కొలువుదీరిన గణనాథులు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరారు. వినాయక ప్రతిమలకు ఉత్సవ కమిటీ సభ్యులు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు హోమాలు, అర్చనలు, సామూహిక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు గణపతి చేతిలో పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో తగ్గించుకునేందుకు ఆసక్తి కనబరిచారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. పట్టణంలో ఈ కార్యక్రమం కనుల పండువగా సాగింది. శోభాయాత్రంలో చిన్నారులు, మహిళలు, పెద్దలు అందరు ఒకరిపై ఒకరు వసంతం చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. జై బోలో గణేష్ మహారాజ్ కీ జై, గణపతి బప్పా మోరియా అంటూ నినాదాల మధ్య గణపయ్యాలు కరీంనగర్ రోడ్డులోని కాకతీయ కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక ఘాట్ కు చేరుకున్నారు.

**సంప్రదాయబద్ధంగా పూజలు :**
నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ కెనాల్ వినాయక ఘాట్ వద్ద మొదట అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు గంగాదేవికి సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి నిమజ్జనోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం విగ్రహాల నిమజ్జనం ఊపందుకుంది. పట్టణంలో 100కు పైగా విగ్రహాలు నెల కొల్పారు. ఉత్సవ కమిటీలను స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వేదికపై నిమజ్జనోత్సవ కమిటీ అభినందిస్తూ జ్ఞాపికలతో సత్కరించారు. ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి కాకతీయ కెనాల్ లో క్రేన్ సాయంతో విగ్రహాలను గంగమ్మ ఒడికి చేర్చారు. ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



